వన్‌టౌన్ సీఐగా విశ్వనాధ్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా విశ్వనాధ్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. గతంలో రైల్వే కోడూరులో సీఐగా పనిచేసి బదిలీపై చిత్తూరు వన్టౌన్ సిఐగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నుండి బదిలీపై జిల్లా ఎస్పీ ఆదేశానుసారం బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న విశ్వనాధ్‌రెడ్డి

సదస్సులతో సమస్యలు తీరేనా..?

క్షేత్రస్థాయి అధికారుల్లో కదలిక ఏది..?

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

కలెక్టరేట్, సచివాలయం, ఆర్‌డిఒ, మున్సిపల్ ఏ కార్యాలయలోనైనా ప్రజాసమస్యల పరిష్కారం పేరుతో స్పందన, జగన్నకు చెబుద్దాకు ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 70 శాతం భూ సమస్యలు, భూకబ్జా, స్మశాన స్థలాలు ఆక్రమణలే.. తమ పొలాన్ని కాజేయాలని, రాజీయ పలుకుబడి ఉన్న వ్యక్తి ప్రయత్నిస్తునాడు న్యాయం చేయండి అంటూ వినతులే వినతు..రాష్ట్రప్రభుత్వం భూరీసర్వేతో హద్దులు నిర్ణయిస్తాం. భూలబ్దిదార్లకు క్లియరెన్స్ పట్టాలు ఇస్తామంటూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బ్రిటిష్‌కాలం నాటి భూసర్వే రూపురేఖలు మర్చేస్తామంటూ గొప్పలు చెప్పుకుంటున్నా... క్షేత్రస్థాయిలో రీసర్వే ఫలితాలు ఏమాత్రం కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల నుండీ భూ సమస్యలపై రెవెన్యూ అధికార్లను ఆశ్రయించాల్సి వస్తోంది.

అర్జీలతో బారులు తీరిన అర్జీదారులు

కదలిక లేని క్షేత్రస్థాయి అధికారులు

భూసమస్యలపై క్షేత్రస్థాయి అధికారులు న్యాయం చేయాలంటూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారుల సంఖ్య అత్యధికంగా ఉంటోంది. స్పందనలో భూసమస్యలపైనే 70శాతం ఫిర్యాదులు అందుతున్నాయి. తమ సమస్యను అనేకసార్లు మండల తహశీల్దార్ దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదంటూ జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఇలా జిల్లా అధికార్లను ఆశ్రయిస్తున్నా తిరిగి తహశీల్దార్ వద్దకే పంపుతుండటంతో భూసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మరోవైపు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో క్రిందస్థాయి రెవెన్యూ అధికారులు పట్టీపట్టన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపనులు ఉన్నాయి. మండలస్థాయిలో భూములకు సంబందించిన సమస్యలను పరిష్కరిస్తే వ్యవప్రయాసకోర్చి జిల్లా కేంద్రానికి వచ్చి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర జిల్లా అధికార్లకు మొరపెట్టుకోవాల్సిన అవసరం లేదని భూ సమస్యలు ఎదుర్కొంటున్నా బాధితులు చెబుతున్నారు.

రెవెన్యూ సదస్సులో భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తున్న జెసి

మండలస్థాయిలో అధికార్లు పట్టించుకోవడం లేదు మహాప్రభో అంటూ బాధితులు జిల్లా అధికార్లను ఆశ్రయిస్తున్నారు. ఇలా కాదు క్షేత్రస్థాయిలోనే బాధితుల సమస్యలు తెలుసుకుటాం అంటూ రెవెన్యూ సదస్సుల పేరుతో జిల్లా అధికారులను నియోజకవర్గాలకు వస్తున్నారు. జిల్లా, నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న సదస్సులకు భూసమస్యలే అధికంగా వస్తున్నాయి. వీటిని తిరిగి ఆయా మండల తహశీల్దార్లకు అప్పగిండం వల్ల బాధితులకు న్యాయం జరిగినా అనేది ప్రశ్నార్ధంగా మారింది. అక్కడి అధికార్లు పట్టించుకోవడం లేదనే బాధితులు జిల్లా అధికార్లను ఆశ్రయిస్తున్నారనే విషయాన్ని గుర్తించాలని బాధితులు కోరుతున్నారు. సదస్సుల సందర్భంగా రెవిన్యూ అధికార్లు సమస్యను తీర్చేస్తామంటున్నా పట్టించుకొనే పరిస్థితి లేదంటున్నారు. సమస్యలపై క్షేత్రస్థాయిలో రెవిన్యూ సదస్సులు కొత్తేమికాదు గతంలో కూడా ఇలా రెవిన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతుల కోసం ప్రత్యేక గ్రీవెన్‌సెల్ నిర్వహించారు. స్పందన, సదస్సులు, జనన్నకు చెబుదాం ప్రజల నుండీ వస్తున్న పిర్యాదులపై క్షేత్రస్థాయిలో అధికార్లలో కదిలిక లేనంత వరకు సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతాయని బాధితులు వాపోతున్నారు. పూతలపట్టులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 146 ఫిర్యాదులొచ్చాయి. ఇందులో పూతలపట్టు తహశీల్దార్ కార్యాలయం 87, ఐరాల తహశీల్దార్ 23, బంగారుపాళ్యం 3, తవణంపల్లి 17, యాదమరి 4 వచ్చాయి. డిటి చిత్తూరు 4 వచ్చాయి. మిగిలిన శాఖలకు సంబంధించిన సమస్యలు ఒక్కటో రెండో వచ్చాయి.

చెరువు కాదండోయ్...

అంతర్రాష్ట్ర రహదారి

ప్రజాశక్తి- యాదమరి:

ఇది చెరువు కాదండోయ్.... చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి... జిల్లా కేంద్రం దగ్గరున్న యాదమరి మండల కేంద్రం జోడిచింతల నుండి తమిళనాడు సరిహద్దు కనికాపురం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో అధ్వానంగా తయారైంది. పది కిలోమీటర్ల మేర అరడుగుకో గుంత వాహన చోదకులు దారి గుండా ప్రయాణించాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ముందుకు సాగలేక వెనుక్కు రాలేక నానా అవస్థలు పడుతున్నారు.

చెరువును తలపిస్తున్న యాదమరి అంతర్రాష్ట్ర రహదారి

అడుగుకోగుంత...

బుధవారం కురిసిన కొద్దిపాటి వర్షానికే చిత్తూరు - గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి చెరువును తలపిస్తుంది. జోడిచింతల వద్దనున్న పోలీస్‌స్టేషన్ నుండి తమిళనాడు సరిహద్దు కనికాపురం వరకు అడుగుకోగుంత. ఈ రహదారిలో ప్రయాణించాలంటే వాహనదారులు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఈ గుంతల్లో వర్షపునీరు నిండి ఉండడంతో వాహనదారులు ప్రమాదాలభారిన పడుతున్నారు. ఇక రాత్రి సమయాల్లో చెప్పనక్కర్లేదు. ప్రతిరోజు వాహనదారులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొన్నది. రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ రహదారి గుండా నిత్యం వాహన చోదకులు ప్రమాదాలను పడుతూ హాస్పిటల్ పాలవుతున్నారు. మరికొంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అటు ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు ప్రేక్షకపాత్రకు మాత్రమే పరిమితం అవుతున్నారని వాహనదారులలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రోడ్డు ఎప్పటికి మరమ్మత్తులు చేపడతారో అని వేచి చూడాల్సిన పరిస్థితి.

రోడ్డు బాగు చేసే వరకు దశలవారీ పోరాటాలు

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

యాదమరి గుడియాత్తం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గతంలో సిపిఎం ఆందోళన చేయగా తూతూమంత్రంగా చిన్నచిన్న పనులు చేసి వదిలేసారు. చిన్నపాటి వర్షానికి చెరువుల మారిన రోడ్డులో ప్రజలు ప్రయాణించాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయపడుతున్న పరిస్థితి. రోడ్డు మరమ్మతు చేసే వరకు సిపిఎం ఆధ్వర్యంలో అఖిలపక్షాలను కలుపుకొని దశలవారీ పోరాటాలకు సిద్ధమవుతాం. మొదటిదశలో రోడ్డు పరిస్థితిని, ప్రజల అవస్థలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ, రౌండ్ టేబుల్ సమావేశాలు, మరోసారి అధికారులకు వినతిపత్రాలు, చివరగా వందలాది మందితో రోడ్డు దిగ్బంధనం కార్యక్రమాలు చేపడతాం. వీటికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

రెవెన్యూ సమస్యలపై సత్వరం స్పందించండి : జెసి

ప్రజాశక్తి- యాదమరి: జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై తహశీల్దార్‌లు వెంటనే స్పందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని మండలాలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలపై పూతలపట్టు ఎంపిడిఓ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం జెసి మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుల నిర్వహణలో భాగంగా మొదట కుప్పం నియోజకవర్గంలో సదస్సు నిర్వహించగా తరువాత పూతలపట్టు నందు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఇలా ప్రతి బుధవారం ఒక నియోజకవర్గ మండల కేంద్రంలో సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూకు సంబంధించి కలెక్టరేట్‌లో కాని, తహశీల్దార్ కార్యాలయంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై దష్టిపెట్టాలని, సమస్య పరిష్కారం కాని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారునికి పూర్తిగా వివరించాలని తెలిపారు. కొత్తగా నియామకం కాబడిన విఆర్‌ఓలు, విఆర్‌ఏలు రెవెన్యూ శాఖకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానంను పెంచుకోవడానికి దష్టి పెట్టాలని, రెవిన్యూ రికార్డుల నిర్వహణ సంబంధిత అంశాలకు సంబంధించిన నమోదు తదితర అంశాల పై అవగాహన పెంచుకోవడం ద్వారా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. వివిధ సమస్యలపై జెసికి అందిన ఫిర్యాదుల్లో నియోజవర్గం మొత్తం కలిపి 146 వివిధ సమస్యలపై రైతులు ప్రజలు అర్జీ రూపంలో వినతిపత్రం అందించారు. పూతలపట్టు మండలం సంబంధించి 87అర్జీ రూపంలో ఫిర్యాదులు అందాయి.. ఐరాల మండలం 23 ఫిర్యాదులు, తవణంపల్లి 17, యాదమరి 4, బంగారుపాలెం 3, వివిధ సమస్యలపై మరో 12 ఫిర్యాదులు అర్జీ రూపంలో జాయింట్ కలెక్టర్‌కి సమస్యలపై వినతి పత్రం అందించారు. పూతలపట్టు మండలాల సంబంధించి రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలపై అధిక సంఖ్యలో పాల్గొని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. సదస్సులో చిత్తూరు ఆర్డిఓ రేణుక, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, తహశీల్దార్లు యాదమరి హనుమంతు, బంగారుపాళ్యం బెన్నిరాజ్, ఐరాల సుశీల, తవనంపల్లి గుణశేఖర్ రెడ్డి, పూతలపట్టు విజయభాస్కర్, అన్ని మండల సర్వేయర్లు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పూతలపట్టు రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జెసి

ఇంటర్ అర్హతతో ఐటి ఉద్యోగ కల్పన: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ హెచ్‌సిఎల్‌తో సమన్వయం చేసుకుని జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హెచ్‌సిఎల్ కంపెనీ ప్రతినిధులు, డిఆర్డిఎ, ఏపి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ వారితో కలసి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యం వారితో హెచ్‌సిఎల్ టెక్‌బిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు అతితక్కువ ఖర్చుతో హెచ్‌సిఎల్ కంపెనీ వారి ద్వారా ట్రైనింగ్ పొంది ఉద్యోగాలను పొందవచ్చునని తెలిపారు. హెచ్‌సిఎల్ కంపెనీలో ప్రవేశాల కొరకు వారు నిర్వహించే రాతపరీక్షల ద్వారా అర్హత పొంది, సంవత్సరం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అనంతరం నేరుగా ఐటి ఉద్యోగాలను సంపాదించుకోవచ్చు అని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో యువతకు ఉద్యోగ కల్పన ద్వారా నిరుద్యోగ సమస్యను తీర్చవచ్చని తెలిపారు. ఇందులో ఒక నెల ప్రత్యక్షంగా ట్రైనింగ్ క్లాస్‌లు, 5నెలలు వర్చ్యువల్ క్లాస్‌ల ద్వారా మొత్తం 6 నెలలు ట్రైనింగ్ అనంతరం 6నెలల ఇంటర్న్ షిప్ పూర్తి చేయవలసి ఉంటుందని, ట్రైనింగ్ అనంతరం హెచ్‌సిఎల్ ఉద్యోగస్తులుగా కొనసాగవచ్చని తెలిపారు. ఉద్యోగం చేసుకుంటూ హెచ్‌సిఎల్ కంపెనీ వారితో టై అప్ బిట్స్ పిలానీ, శస్త్ర యూనివర్సిటీ, ఐఐఎం నాగపూర్, కెఎల్ యూనివర్సిటీ, అమిటి యూనివర్సిటీలలో ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులకు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొదటివిడతగా 200మంది విద్యార్థులకు ఈ అవకాశం ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ప్రతి 6నెలలకు ఒకసారి పునరావతం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో 2021-22, 2022-23 విద్యా సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిపి వచ్చే వారంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రతి కళాశాల నుండి కనీసం 8 నుంచి 10 మంది విద్యార్థులను ఎంపిక చేయవలసినదిగా తెలిపారు. ఈవిద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించి అందులో 200 మందిని ఎంపిక చేసి ట్రైనింగ్‌కు పంపడం జరుగుతుందని, హెచ్‌సిఎల్ టెక్ ప్రోగ్రాం సంబంధించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అవసరమైన అవగాహన పెంచుకునేందుకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ట్రైనీ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, డిఆర్‌డిఏ పిడి తులసి, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి గుణశేఖర్‌రెడ్డి, డిఈఓ విజయేంద్ర రావు, ఆర్ఐఓ రమేష్, డీఐఈఓ దయానంద రాజు, సోషల్ వెల్‌ఫేర్, బిసి వెల్ఫేర్ డిడిలు రాజ్యలక్ష్మి, రబ్బానీ బాష, సెట్విన్ సిఈఓ మురళికష్ణ, హెచ్‌సిఎల్ డైరెక్టర్ సుందర రామన్, హెచ్‌సిఎల్ సౌత్‌జోన్ అధినేత రాజేష్, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల, కెజిబివి కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో యువత ఉపాధి అవకాశాలపై మాట్లాడుతున్న కలెక్టర్

విజయ డెయిరీ పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు విజయా డెయిరీని ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.బాబు, కలెక్టర్ సగిలి షన్మోహన్, అమూల్ సంస్థ ప్రతినిధులు బుధవారం ప్రస్తుత విజయ డెయిరీ యంత్రాల పరిస్థితి, ఆస్తులను పరిశీలించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, అమూల్ సంస్థ ఆపరేషన్ హెడ్ అమర్ జిత్ సింగ్, ఆపరేషన్ ప్లాంట్ హెడ్ మనోజ్ ప్రొడక్ట్స్ హెడ్ విక్రమ్ చౌడ,డిసిఏఓ వనజ, డిసిఓ బ్రహ్మానంద రెడ్డి, డిస్ట్రిక్ట్ డైరీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవిచంద్రన్, డిఆర్‌డిఏ పీడీ తులసి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్, చిత్తూరు ఆర్డీఓ రేణుక, చిత్తూరు తహసీల్దార్ కిరణ్, అధికారులు పాల్గొన్నారు.

విజయ డెయిరీని పరిశీలిస్తున్న కోఆపరేట్, అమూల్ ప్రతినిధులు, అధికారులు

వివేకానందలో ఘనంగా అక్షరాభ్యాసం

ప్రజాశక్తి- శాంతిపురం: మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్లో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం పాఠశాలలో సరస్వతీ పూజ నిర్వహించి నూతనంగా ఎల్‌కెజిలో చేరిన చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా అక్షరాలు దిద్దించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ ఆశా శంకరప్ప మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. పేద మధ్యతరగతి వర్గాలకు అనుగుణంగా తక్కువ ఫీజులకే తమ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ప్రవేశం పొంది మొదటిరోజు తరగతులకు హాజరైన చిన్నారులకు చిరకాలం జ్ఞాపకం ఉండేవిధంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం అమ్ము మాలతి, ఉపాధ్యాయులు ఆనంద్, సుబ్రహ్మణ్యం, రవి, నవనీత, సరళ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రోజూ యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని యోగా కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ రోజూ గంట సేపు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రశాంతమైన జీవితం గడపడానికి యోగా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. యోగ చేయడం వల్ల సాధారణ సమస్యలను నుండి హదయ స్పందన రేటును నియంత్రించడం, అధిక రక్తపోటు, గుండెపోటు, మధుమేహం, ఒత్తిడిస్థాయిలను తగ్గించడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. జడ్జి శ్రీనివాసులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చేత యోగ గురువు అనురాధ యోగాసనలు చేయించారు.

యోగాసనం వేస్తున్న జెసి

'విజయం'లో ఘనంగా యోగడే

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక విజయం విద్యాసంస్థల్లో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు కృష్ణం నాయుడు, వీరరాఘవ నాయుడు విద్యార్థులకు యోగ ఆసనాలను వేయించారు. విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రకృతితో మమేకమై యోగాసనాలను వేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ హరిప్రసాద్, జగదీష్, విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శైలజ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయంలో..

క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతాలు చెల్లించాలి

సోర్సింగ్ ఏజెన్సీ చర్య తీసుకోవాలి : ఏఐటియూసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్యం విభాగంలో పనిచేస్తున్న క్లాప్ ఆటోడ్రైవర్లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ గ్యారేజీ ఎదుట క్లాప్ ఆటో డ్రైవర్లు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లో తడి, పొడి చెత్త వేరు చేయడానికి ప్రజల వద్ద సేకరించడానికి క్లాప్ ఆటోడ్రైవర్లను రెడ్డి ఎంటర్ప్రైజెస్ మ్యాన్ పవర్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ విజయవాడ వారికి కాంట్రాక్ట్ ఇచ్చినప్పుడు నుంచి డ్రైవర్లకు కనీస వేతనం, ఐడెంటికార్డు, యూనిఫారం మంజూరు చేయకపోగా కార్మికులకు ప్రతినెలా జీతం ఇవ్వడంలో జాప్యం చేయడమే కాకుండా, అప్పుడప్పుడు ఆటోలకు పెట్రోలు కూడా పట్టి ఇవ్వకుండా డ్రైవర్లను ఊరక కూర్చోబెట్టడం సరికాదన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లను ప్రభుత్వ అప్కాసులో చేర్చాలని డిమాండ్ చేశారు. చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ జోక్యం చేసుకొని రెడ్డి ఎంటర్ప్రైజెస్ మ్యాన్ పవర్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ విజయవాడ వారిపై చర్యలు తీసుకొని పనులు సక్రమంగా జరిగే విధంగా జీతాలు సక్రమంగా వచ్చే విధంగా తమరు చర్యలు తీసుకొని క్లాప్ ఆటోడ్రైవర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జీతాలు చెల్లించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్న క్లాప్ డ్రైవర్లు

అవ్వను ఆదుకోండి..!

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని మిట్టూరు గ్రామానికి చెందిన రాములమ్మ(75) గత నాలుగు సంవత్సరాల నుండి అనాధలా నిలువ నీడ లేక దాతలు అందించేది తింటూ జీవనం సాగిస్తోంది. ఉండటానికి గూడు లేక టెంకాయ మట్టలు, పట్టలతో చిన్నపాటి గుడారంలా చేసుకుని ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తోంది. గత ప్రభుత్వంలో వృధ్యాప్య పించన్ ఇచ్చే వారని, ఈ ప్రభుత్వం అది కూడా లేకుండా చేసిందని కన్నీటి పర్యతమైంది. చుట్టుపక్కల వారు ఇచ్చే తిండి తింటూ బ్రతుకుతున్నానని తనను ఆదుకోవాలని కోరింది. వద్ధాప్య పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకుంటే సాంకేతిక లోపాలు చూపిస్తూ తనకు పెన్షన్ మంజూరు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బుధవారం తెలుగుదేశం పార్టీ పంచాయతీపార్టీ అధ్యక్షులు మంజునాథ్ ఆమెను పరామర్శించారు. విషయాన్ని పార్టీ దష్టికి తీసుకుని వెళ్లి ఆమెకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మానవతా దక్పథంతో ఈ అవ్వకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధిలోని చింతలపట్టెడలో బుధవారం రాస్, టాటా ట్రస్టువారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. తొలుత ద్రౌపది దేవాలయం వద్ద క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యపరీక్షలు ప్రారంభించారు. వైద్యసేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 137 మంది నేత కార్మికులు ఈ శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందుకున్నారు. బీపీ, షుగర్, హెపటైటిస్, గొంతు, రొమ్ము, గర్భసంచి సంబందిత పరీక్షలు చేసుకున్నారు.టాటా ట్రస్టు వైద్యులు పీవీ హేమంత్ కుమార్, భార్గవ్, రెడ్డికుమారి, స్టాఫ్ నర్స్ మెహతాజ్, రాస్ అధికారులు రవి, అన్భళగన్, ప్రకాష్, కమల, సుధాకర్ పాల్గొన్నారు.

కాపులను విమర్శించడం తగదు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కాపులను గురించి మాట్లాడే అర్హత ముద్రగడ పద్మనాభంకు లేదని టిడిపి నియోజవర్గ నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర మాజీమేయర్ కటారి హేమలత మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ముద్రగడ పద్మనాభం రోజుకో నిరసన కార్యక్రమాలు చేస్తూ చంద్రబాబు నాయుడు విమర్శిస్తూ ఉండేవాడని, అయితే గత నాలుగు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వంపై ఒక్క విమర్శలు కూడా చేయలేదని గుర్తు చేశారు. చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కాజురు బాలాజీ మాట్లాడుతూ ముద్రగడ కాపుల ద్రోహి అని, కాపు కులస్తుల చీడపురుగు లాంటి వ్యక్తి అని అన్నారు. టిడిపి కార్యలయ కార్యదర్శి మోహన్‌రాజ్, రెడ్డిగుంట రమేష్, కృష్ణమూర్తి, గోవిందమ్మ పాల్గొన్నారు.

23 నుంచి ధర్మరాజులస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 23వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ సోమనాథ్ తెలిపారు. బుధవారం ఆయన ఆలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు. పదిరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ద్రౌపదీ అమ్మవారి ఆలయంలో జరిగే ఈఉత్సవాలకు అత్యధికంగా భక్తులు తరలివచ్చి అమ్మవారి కపకు పాత్రులు కావాలని చెప్పారు. అదే విధంగా గ్రామస్తులు, ఉదయదారులు కార్యక్రమ నిర్వాహణకు సహకరించాలని కోరారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు చేపట్టి భక్తులకు తీర్ధప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పలువురు పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికలకు పార్టీని బలోపేతం చేయాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రాబోవు ఎన్నికలకు వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన స్వగహంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలు గుర్తింపు లభిస్తుందని, ప్రతి కార్యకర్తను పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి గుర్తిస్తారని, ఇందుకు తాను రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ కావడమే నిదర్శనమన్నారు. కార్యకర్తలను ఎన్నటికీ పార్టీ వదలదని రాబోవు ఎన్నికల్లో పార్టీ తన వంతు కషి చేస్తానని, తిరిగి 2024లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలిశ్వర, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ చెంగల్‌రాయుడు, కురబ కార్పొరేషన్ డైరెక్టర అమర్నాథ్, సింగల్‌విండో చైర్మన్ దత్తరెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, సర్పంచ్ సుబ్రమణ్యం, శ్రీహరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్వారీ లీజుపై రగడ రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి- వికోట: మండలంలోని కష్ణాపురం పంచాయతీ యడగురికి సమీపంలోని రంకల బండపై హక్కులను వడ్డెరలకే కేటాయించాలని పంచాయతీ గ్రామస్తులు బుధవారం ఉదయం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామస్తులు మాట్లాడుతూ వందలాది కుటుంబాలకు పోషణగా నిలిచిన రంకల బండను అధికారపార్టీ నేతలు వారికి అనుకూలమైన వారికి గతంలో ఏడాది పాటు లీజుకు ఇవ్వడంతో వారు బండపై తమకు లీజ్ ఉందని రాతిబండ కార్మికులను అక్కడ పని చేసుకునేందుకు అనుమతించలేదన్నారు. ఈనెల 28వ తేదీ వారి లీజు ముగియనుంది, తిరిగి వారే మరో రెండేళ్లు లీజు పొడిగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, క్వారీ లీజుకు వారికి కేటాయించకుండా వడ్డెరలకి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై పలుమార్లు తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్‌కు విన్నవించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారికి అందజేశారు. ధర్నాలో బండపై గత 40ఏళ్లుగా పనులు చేస్తున్న మునస్వామి, సుబ్రహ్మణ్యం, మంజునాథ్, బాబు, సురేష్, అమరనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులదే బాధ్యత : సిఐ

ప్రజాశక్తి- గంగవరం: మైనర్ విద్యార్థులు ద్విచక్రవాహనాలు నడుపుతూ ప్రమాదాల భారినపడితే తల్లిదండ్రులదే బాధ్యత అని సిఐ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా మంది విద్యార్థులు ద్విచక్రవాహనం ర్యాష్‌గా నడపడంతో పాటు సెల్‌ఫోల్ మాట్లాడుతూ అతివేగం ప్రయాణిస్తున్నారని ఇలాంటి సమయాల్లోనే ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ విద్యార్థులకు తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని, పాఠశాలలకు, కళాశాలకు బస్సులు ఇతర వాహనాల్లోనే పంపాలని సూచించారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

నాడు- నేడు పనులు పూర్తిచేయండి



ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రధానోపాధ్యాయులకి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫర్ అసిస్టెంట్లకు బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఎంఇఓలు విజయకుమార్, మనోజ్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం కావడంతో జగనన్న విద్యాకానుక పిల్లలకు పంపిణీ, గోరుముద్ద గురించి చర్చించారు. లాగే నాడు -నేడు పనులు త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు తరగతి గదులు అందుబాటులోకి తీసుకుని రావాలని ఎఇ నాగభూషణం తెలిపారు.

యోగాతో.. సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- పెనుమూరు: యోగాతో ప్రజలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని డ్వామా పిడి గంగా భవాని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెనుమూరు మండలం లక్కలపూడి వాండ్ల ఊరు పంచాయితీలో బుధవారం ఉదయం ఉపాధి హామీ కూలీలతో ఆమె యోగాసనాలు చేయించారు. ఏపిడి బి.సుబ్రహ్మణ్యం, ఏపీవో గుణశేఖర్, ఈసీ సతీష్, టిఏలు బాబు, మదివనన్, వినోద్ పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ రాజా, డాక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఎం.రాజేశ్వరి మండల ఆరోగ్య విద్యాధికారి, సిహెచ్ఎన్ కాంతమ్మ, పంకజం ఎంపీహెస్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వి.కోట: ప్రతి ఒక్కరు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ యువరాజ్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం చింతమాకులపల్లి గ్రామసచివాలయం వద్ద గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు.

కార్వేటినగరం: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఫస్ట్ అసిస్టెంట్ ఉమాశంకర్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక లైబ్రరీలో ఎంపీడీవో మోహన్ మురళి ఆధ్వర్యంలో పిడి తిరుమలయ్య విద్యార్థులకు యోగా ఆసనాలు వివరిస్తూ ఆసనాలు చేయించారు.

గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయం యోగ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.సుశీల ఆధ్వర్యంలో వర్సిటీ ఏమేనో అతిథి గహంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకష్ణ, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏకే వేణుగోపాల్‌రెడ్డి, వర్సిటీ ఎగ్జామ్స్ డీన్ ఆచార్య అరవింద్ కుమార్ పాల్గొని యోగా విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

శాంతిపురం: మండల సచివాలయం ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో హేమమాలిని ఆధ్వర్యంలో మండల సచివాలయ సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బంది యోగా చేశారు.

నగరి: యోగా వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యాపకులకు, విద్యార్థులకు యోగాసనాలపై శిక్షణ అందించారు. వైస్‌ప్రిన్సిపాల్ భాస్కర్‌రాజు, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపి, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో సీనియర్ న్యాయవాది సోమసుందరం యోగాడేను పురస్కరించుకొని సిబ్బందికి ప్రాణాయానంపై అవగాహన ఏర్పరిచారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట శ్రీ విష్ణువర్మ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పులిచెర్ల: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని కొత్తపేట నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తులసిరామ్ తెలిపారు. నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పిఓ అశోక్ కుమార్, అధ్యాపకులు గోవిందు, హేమావతి, లావణ్య, హేమలత, రఫీ, రాజేశ్వరి, కావ్య పాల్గొన్నారు

బైరెడ్డిపల్లి: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గౌహర్ సుల్తానా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు సిహెచ్ఓ అనురాధ, పుష్పలత, మాధవి, ఆశలు పాల్గొన్నారు.

సోమల: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జయరాం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో యోగా ఆసనాలను వేయించి యోగా చేయడం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు

గుడిపాల: స్థానిక సీఎన్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, అధ్యాపకులు యోగానందం, వేదవతి, రేవతి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. వసంతాపుర గ్రామ సచివాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సర్పంచ్ రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ రజనీకాంత్ పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం, పావని, డిజిటల్ అసిస్టెంట్ భవిత పాల్గొన్నారు.

పాలసముద్రం: మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనులు చేస్తున్న కూలీలు యోగపై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ అయ్యప్ప, కార్యదర్శి నరేష్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఏపీవో అనూష ఆధ్వర్యంలో ఉపాధ్యాయ కూలీలకు యోగా చేయించారు.

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బాలికకు మాయమాటలు చెప్పి లొంగదీసుకొని గర్భవతిని చేసిన 50సంవత్సరాల గిడ్డుబాయ్ అనే వ్యక్తిపై ఫోక్స్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సిఐ మద్దాచారి తెలిపారు. స్థానిక రామ్‌నగర్ కాలనీకి చెందిన మైనార్టీ బాలికను పక్కఇంట్లో కాపురం ఉంటున్న 50సంవత్సరాల వృద్ధుడు మాయమాటలు చెప్పి లొంగదీసుకుని గర్భవతిని చేశాడని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

ముద్దాయి అరెస్టు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అనేక కేసుల్లో ముద్దాయిగా ఉంటూ చాలా కాలం పోలీసులకు దొర్కకుండా తప్పించుకు తిరిగుతున్న పాత నేరస్తుడు అవుల సరసరాజు అలియాస్ అవులరాజును చిత్తూరు క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకొని చిత్తూరు కోర్టులో హాజరు పరిచారు. ఇతను 2014 నుంచి పరారిలో ఉన్నాడు. ఇతన్ని పట్టుకోవడానికి చిత్తూరు క్రైం ఇన్స్పెక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో, చిత్తూరు క్రైమ్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బందితో ఒక ప్రత్యేకబందం ఏర్పాటు చేశారు. ఈక్రమంలో సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో అతని కదలికల జాడను పసిగట్టి సదరు అవుల సరసరాజును అనకాపల్లిలో చిత్తూరు క్రైమ్ పోలీసుల సాయంతో అదుపులోకి తీసుకొని (ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్‌జడ్జి) కోర్టు చిత్తూరులో బుధవారం హాజరుపరిచారు. ఇతనిపై చిత్తూరు జిల్లాలోనే కాకుండా నెల్లూరు, నాయుడుపేట, తిరుపతి, మదనపల్లి, ఇతర పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులున్నాయి. అనకాపల్లిలో ఉన్న ముద్దాయిని పట్టుకుని కోర్టులో హాజరుపరిచిన ప్రత్యేక బందానికి ఎస్‌పి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న మినీ లారీ 15 మందికి గాయాలు

ప్రజాశక్తి- చౌడేపల్లి: చౌడేపల్లి- సోమల ప్రధాన రహదారిలో సింగిరికుంట మలుపు వద్ద ఆర్టీసీ బస్సు మినీ లారీ ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు మరో 10 మందికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు తెలపిన వివరాలు మేరకు.. పుంగనూరు నుంచి బయలుదేరిన ఆర్టీసీ బస్సు, సదుం నుంచి వస్తున్న మినీలారీ సింగిరిగుంట మలుపు వద్ద ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ రెడ్డప్పకు టెంపో డ్రైవర్ తాసిర్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. బస్సులోని పలువురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను 108 వాహనం సాయంతో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీకొన్న పాల ట్యాంకర్

పొలాల్లోకి బోల్తా పడిన రెండు వాహనాలు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం ఎస్.నడింపల్లి పంచాయతీ సూరయ్యగారిపల్లె సమీపంలోని కురవల చెరువుకట్టపై భాకరాపేటకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో సూరయ్యగారిపల్లె గంగ జాతరకు వస్తుండగా సోమల నుండి సదుం వైపు వెళుతున్న పాలట్యాంకర్ చెరువు కట్టమీద నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు కట్టకింద పొలాల్లోకి బోల్తా పడగా కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్రగాయాలు అయ్యాయి. వాహన డ్రైవర్ కామరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సోమల పోలీసులు తెలిపారు. పాల ట్యాంకర్ పొలాల్లో బోల్తా పడటంతో అందులోని పాలు మొత్తం నేల పాలయ్యాయి.

నాటుసారా స్వాధీనం ఒకరి అరెస్టు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: 15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలోబుధవారం చోటు చేసుకుంది. ఎస్సై షేక్షావలి తెలిపిన వివరాల మేరకు బుధవారం మండలంలోని పాతపాలెం గ్రామశివారులో కమ్మరాయనగుట్ట సమీపంలోని కాలువలో పాతపాలెం గ్రామానికి చెందిన గోవిందయ్య 15 లీటర్ల నాటుసారాను ఇంటికి తీసుకువస్తుండగా ఎస్సై తనకు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి కాపు కాసి దాడి నిర్వహించారు. అనంతరం 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని గోవిందయ్యపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపడం జరిగిందన్నారు.

సరోజమ్మ మృతికి జడ్పీ చైర్మన్ నివాళి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: వైఎస్సార్‌సీపీ కార్యదర్శి సీనియర్ నాయకులు డాక్టర్ కే.చంద్రశేఖర్ రెడ్డి తల్లి కే.సరోజమ్మ బుధవారం మతి చెందారు. చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ జి.శ్రీనివాసులు ఏవాసు, పలమనేరు ఏఎంసీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, మండలంలోని రాయలపేట గ్రామంలో మతురాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వాయల్పాడు జెడ్పీటిసి నిర్మల, రాజారెడ్డి, అమర్నాథ్ తదితరులు ఉన్నారు.

నేడు మండలంలో మంత్రి పర్యటన

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలో నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నారని మండల జడ్పిటిసి కృష్ణమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఆయన పర్యటిస్తూ ప్రజాసమస్యలపై వైసిపి నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలో బహిరంగసభ జరుగుతుందని, సభను మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కుతూహలమ్మ జయంతి వేడుకలు

ప్రజాశక్తి -గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి గుమ్మడి కుతుహలమ్మ జయంతి పురస్కరించుకుని టిడిపి నేతలు కలిసి, కేక్‌కట్ చేశారు. రాజకీయపరంగా వివిధ పదవులు అలంకరించిన కుతూహలమ్మ కార్యకర్తలు, నాయకులతో కలిసి నడుచుకున్న జ్ఞాపకాలు గురించి స్మరించుకొని మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు వెంకటేష్, టిడిపి మండల అధ్యక్షుడు స్వామి దాస్, పార్లమెంటు టీఎన్ టీయుసి అధికార ప్రతినిధి జీవరత్నం పాల్గొన్నారు.

మండలంలోని వింజం లక్ష్మీరెడ్డిపల్లె దళితవాడలో కుతూహలమ్మ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆమె సమాధి వద్ద నివాళులర్పించి పలువురు పేద దళిత మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కుతుహలమ్మ భర్త మునిసిద్దయ్య, తనయుడు డాక్టర్ హరికష్ణ, మాజీ సర్పంచులు దేవరాజులు, గోవిందస్వామి, మాజీ ఎంపీటీసీ బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పై అవగాహన

ప్రజాశక్తి- కార్వేటినగరం: జగనన్న సురక్ష రెండవ పేసేపై ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విద్యా సంక్షేమ కార్యదర్శులు, వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో మోహన్ మురళి మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు 15 సచివాలయాలలో ఎంపీడీవో, తహసీల్దార్ ఆధ్వర్యంలో రెండు విభాగాలుగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి విస్తతమైన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కొనసాగింపు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమస్యల పరిష్కారం కావడంమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, హేమ కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ప్రజాశక్తి- పెనుమూరు: ఉత్తమ సేవలందించిన అధికారులకు ఎక్కడ పనిచేసిన గుర్తింపు ఉంటుందని ఎంపీపీ మహాసముద్రం హేమలతరెడ్డి చెప్పారు. బుధవారం గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ఇదే మండలం కామచిన్నయ్యపల్లెకు బదిలీపై వెళ్తున్న శ్యామలాదేవిని ఎంపీపీ, వైసిపి మండల అధ్యక్షులు మహాసముద్రం సురేష్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జి.దొరస్వామి యాదవ్ ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ నిర్మలాదేవి పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపై తక్షణమే స్పందిస్తూ ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. ఆమె ఎక్కడ పనిచేసినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో గుడ్యానంపల్లె సర్పంచ్ తులసమ్మ, గుంటిపల్లె సర్పంచ్ మునిరత్నం, నడిపి రెడ్డి, గుర్రప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతీయ రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించినట్టు ఎంఈఓ నాగేశ్వరావు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి నలగాంపల్లి పిడివి కండ్రిగ పాఠశాల విద్యార్థులు లక్ష్మి ప్రియ, భానుమతి గెలుచుకున్నారు. రెండవ బహుమతి టేకుమంద ఉన్నత పాఠశాల విద్యార్థులు పల్లవి, జీవిత, మూడవ బహుమతి మంగళపల్లి విద్యార్థులు హేమ, లహరి గెలుచుకున్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE:CHITTOOR
O.S.No. 142/2022
Between:
K.MURUGAIAH ... Plaintiff
And:
M.C.Praveen ...Defendants
NOTICE TO THE DEFENDANT
To:
M.C.Praveen,
S/o Late M.Chandra sekhar Chetty
Old D.No.33-1,New Do.No.2-3,
Bazar Street, Penumur Town &
Chittoor District.
Sir,
Please take notice in the above matter stand posted to 10-07-2023 at about 10-30 AM for your appearance, filing Vakalath and objections if any. Inspite of the notice if you fail to appear and file your objections, either in person or through pleader, the matter will be heard and decided on the available records.
Sd/-D.AMARENDRA BABU,
Advocate for Plaintiff
Place: Chittoor, Date : 21.06.2023

IN THE COURT OF THE I[ST] ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 1277/2022
Between:
P.DEVI ... Plaintiff
And:
M.C.Praveen ...Defendants
NOTICE TO THE DEFENDANT
To:
M.C.Praveen,
S/o Late M.Chandra sekhar Chetty
Old D.No.33-1,New Do.No.2-3,
Bazar Street, Penumur Town &
Chittoor District.
Sir,
Please take notice in the above matter stand posted to 27-06-2023 at about 10-30 AM for your appearance, filing Vakalath and objections if any. Inspite of the notice if you fail to appear and file your objections, either in person or through pleader, the matter will be heard and decided on the available records.
Sd/-D.AMARENDRA BABU,
Advocate for Plaintiff
Place: Chittoor, Date : 21.06.2023

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE:CHITTOOR
O.S.No. 1274/2022
Between:
B.NARAYANA REDDY ... Plaintiff
And:
M.C.Praveen ...Defendants
NOTICE TO THE DEFENDANT
To:
M.C.Praveen,
S/o Late M.Chandra sekhar Chetty
Old D.No.33-1,New Do.No.2-3,
Bazar Street, Penumur Town &
Chittoor District.
Sir,
Please take notice in the above matter stand posted to 27-07-2023 at about 10-30 AM for your appearance, filing Vakalath and objections if any. Inspite of the notice if you fail to appear and file your objections, either in person or through pleader, the matter will be heard and decided on the available records.
Sd/-D.AMARENDRA BABU,
Advocate for Plaintiff
Place: Chittoor, Date : 21.06.2023